## క్లుప్తంగా

### బండా ప్రకాశ్‌ను కలిసిన ముదిరాజ్‌లు



స్టేషన్‌ఘన్‌పూర్: శాసనమండలి వైస్ చైర్మన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాశ్‌ను ఘన్‌పూర్ మండల ముదిరాజ్ సంఘం నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ముదిరాజ్ సంఘం ఘన్‌పూర్ మండల నూతన కమిటీ ఎన్నిక కాగా మంగళవారం హనుమకొండలోని ప్రకాశ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ముదిరాజ్‌ల సమస్యలపై ప్రత్యేక చొరవతో స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, మత్స్యసొసైటీ చీఫ్ ప్రమోటర్ నీల రాజు, జిల్లా డైరెక్టర్ నీల రాజు, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు లింగనబోయిన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, ఉపాధ్యక్షుడు పొన్నం నాగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పరామర్శ

చిల్పూరు: మండలంలోని పల్లగుట్టకు చెందిన బోయిని కుమార్(55) మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు రాత్రి కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయంగా రూ. 10 వేలను అందజేశారు. ఆయన వెంట నాయకులు చిర్ర నాగరాజు, శ్యాంసుందర్‌రెడ్డి, బాసెట్టి జయప్రకాష్, అశోక్‌పాల్, పేరాల సుధాకర్, కుంచాల సంపత్‌రాజు, బొట్టు చేరాలు, గుర్రం యాదగిరి, కన్నెబోయిన మల్లేషం ఉన్నారు.

### డ్రెయినేజీ సమస్య పరిష్కరించాలని వినతి



జఫర్‌గఢ్: కూనూర్‌లో అస్తవ్యస్తంగా మారిన డ్రెయినేజీ వ్యవస్థను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మంగళవారం జీపీలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల జోన్ బాధ్యులు వడ్లకొండ సుధాకర్ మాట్లాడుతూ గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. నాయకులు బుల్లె దూడయ్య, శాగ యాదగిరి, బుల్లి కృష్ణ, శాగ శ్రీను, నాగరాజు, మహేష్, భరత్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

### అభినందనీయం



చిల్పూరు: ఒకరు క్రీడల్లో, మరొకరు సాహిత్య పరంగా దేశ వ్యాప్తంగా గ్రామానికి మంచి పేరు తేవడం అభినందనీయమని సర్పంచ్ బొట్టు మానస అన్నారు. మండలంలోని పల్లగుట్టలోని జీపీ ఆవరణలో మంగళవారం ఇటీవల విశిష్టమైన సాహిత్య అవార్డు అందుకున్న జీడీ రమేష్, నేషనల్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన బండి వెంకటేశ్‌లను ఘనంగా సన్మానించారు. ఎంపీటీసీ జీడీ ఝాన్సీ, పంచాయతీ కార్యదర్శి బాపు నాయక్, బొట్టు చేరాలు, జీడి ఆనందం, వెంకట్రాజం, సిబ్బంది ఉన్నారు.

### కోతుల పట్టివేతలో సుందర్ కృషి భేష్



పాలకుర్తి: గ్రామాల్లో కోతుల బెడద నుంచి విముక్తి కలిగించడానికి ఏల సుందర్ చేస్తున్న కృషి అభినందనీయమని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. మంగళవారం పాలకుర్తి మండలంలో 50 కోతులను సుందర్ పట్టించి మంకీ క్యాచర్స్ స్పెషల్ టీంకు అప్పగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నవీన్‌కుమార్, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి మదార్, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మార్కెట్ మాజీ చైర్మన్ రాఘవరావు, బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు మేడ సుధాకర్, వీరమనేని సోమేశ్వర్‌రావుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

● ఆ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర



జఫర్‌గఢ్: మాట్లాడుతున్న సింగపురం ఇందిర

జఫర్‌గఢ్: కాంగ్రెస్ ద్వారానే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆపార్టీ నియోజకవర్గ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని హిమ్మత్‌నగర్, తిమ్మాపూర్, ఓబులాపూర్, మగ్దుం తండాల్లో కాంగ్రెస్ ఇందిర ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.

**ఇందిర సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక**

బీఆర్‌ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ లచ్చిరాంనాయక్, వార్డు సభ్యులు బానోత్ శంకర్, గోపాల్, శ్రీను, సోమన్న, దేవా ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఇందిర కాంగ్రెస్ పార్టీలో చేరారు.

**ప్రత్యేక పూజలు**

చిల్పూరు: అసెంబ్లీ ఎన్నికల్లో ఇందిర గెలుపొందాలని పార్టీ నాయకులు గొల్లపల్లి వాసుగౌడ్, గాండ్ల రాజులు ప్రత్యేక పూజలు చేశారు. ఇందిర గెలుపొందాలని గొల్లపల్లి వాసుగౌడ్ 101 కొబ్బరి కొట్టారు.

**కాంగ్రెస్‌లోకి వెంకటేష్‌యాదవ్**

రఘునాథపల్లి: కోమళ్ల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల ప్రచార కార్యదర్శి తాటికొండ వెంకటేష్‌యాదవ్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి సింగపురం ఇందిర సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

**కాంగ్రెస్ హయాంలోనే గిరిజనుల సంక్షేమం**

కొడకండ్ల: కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గిరిజనుల సంక్షేమం చేకూరిందని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు అన్నారు. మంగళవారం మండలంలోని గుమ్ములబండతండ, హక్యతండాల్లో గడగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గిరిజన తండాల్లో ఇందిరమ్మ ఇళ్లు తప్ప బీఆర్‌ఎస్ హయంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, గడిచిన తొమ్మిదిన్నరేళ్లలో మభ్యపెట్టారే తప్ప చేసింది శూన్యమన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే వచ్చే వేతనాన్ని కూడా ప్రజల అభివృద్ధి కోసమే వినియోగిస్తానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ సందర్భంగా కొడకండ్ల వడ్డెర కులస్తులు కాంగ్రెస్‌లో చేరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్‌నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, సోమనర్సయ్య, రవిందర్, భిక్షపతి, సోమేశ్వర్, వెంకన్న, హరగోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

**ఉండవమ్మా బొట్టు పెడుతాం..**

గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జీబీతండా, హక్యతండాల్లో పర్యటించిన పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డికి మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికి బొట్టు పెట్టి ఆశీర్వదించారు. మహిళ యువ నాయకురాలు టికెట్ దక్కించుకొని తండలకు రావడంతో మహిళలు నీరాజనం పలికి ఉండవమ్మా బొట్టు పెడుతాం అంటూ కుంకుమ దిద్ది ఆశీర్వదించారు.

# ఆశీర్వదించండి.. జనగామకు పెద్దదిక్కునవుతా..



పల్లాకు స్వాగతం పలుకుతున్న ముస్లిం మహిళ



బోనాలు, కోలాటంతో స్వాగతం

● బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ: నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజలు ఆశీర్వదిస్తే పెద్ద దిక్కుగా ఉంటానని బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 20, 21, 22, 28, 29, 30 వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యతో కలిసి రాజేశ్వర్‌రెడ్డి గుండ్లగడ్డ ఆంజనేయస్వామి, ఉమా మహేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రచారం ప్రారంభించారు. మహిళల కోలాటం, డప్పు చప్పుళ్లతో పాటు ముస్లిం మహిళలు పల్లాకు మంగళహారతులతో స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ గతంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ.. మూడో సారి అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పింఛన్లు, రైతు భీమా, మహిళలకు నగదు సాయం, ఇలా హామీలను నెరవేరుస్తామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య, పట్టణ అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాంప్రసాద్, నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పద్మ, ప్రేమలతారెడ్డి, యాదగిరిరెడ్డి, దయాకర్, అరవింద్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, సమ్మద్, లక్ష్మీశ్రీశైలం, కర్రె శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు మద్దతు తెలుపండి



జనగామ: టెంట్‌హౌస్ ప్రతినిధులతో ప్రశాంత్‌రెడ్డి



రఘునాథపల్లి: మాట్లాడుతున్న జగదీశ్‌చందర్‌రెడ్డి

జనగామ: రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందడంతో పాటు జనగామ నియోజకవర్గ సమస్యలు తీరాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా యువనాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని బతుకమ్మకుంటలో టెంట్ హౌజ్ అసోసియేషన్ ప్రతినిధులను ఆయన కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు.

**కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రాభివృద్ధి**

బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఈ ప్రభుత్వ హయాంలో హామీలు తప్ప ఆచరణ శూన్యమని ఆ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు వేణువందన అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గడప గడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లగొని బాలకిషన్‌గౌడ్, మహాత్మాచారి, బుర్రా బాలమణి, మోహిన్‌రెడ్డి, సందెల రాములు, బొమ్మెన రాజయ్య, సత్తయ్య, బుచ్చిరాజు, అయిలుమల్లయ్య, రమేష్, సిద్దులు, తదితరులు పాల్గొన్నారు .

**వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే**

రఘునాథపల్లి: రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని.. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్‌చందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గబ్బెటలో పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలనలో అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పదేళ్లలో పేదలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం దగా చేసిందన్నారు. నియంతృత్వ పాలన చేస్తున్న బీఆర్‌ఎస్‌ను చిత్తు చిత్తుగా ఓడించాలన్నారు. ఎంపీటీసీ గూడెల్లి శిరీషసురేష్, సర్పంచ్ జిట్టబోయిన రాజు, నాయకులు అరవింద్‌రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, రంగు శ్రీనివాస్, గైని మహేందర్, కర్ణాకర్, అజ్జు, ముస్తఫా, మహేష్, కార్తీక్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నిధులతోనే రాష్ట్రాభివృద్ధి



మాట్లాడుతున్న దశమంతరెడ్డి

● బీజేపీ అభ్యర్థి దశమంతరెడ్డి

బచ్చన్నపేట: రాష్ట్రం అభివృద్ధి చెందడానికి కేంద్ర ప్రభుత్వం నిధులను అందిస్తున్నదని మరింత అభివృద్ధి చెందాలంటే బీజేపీని ప్రజలు ఆదరించాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గడప గడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయని బీఆర్‌ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి, నాయకులు చౌడ రమేష్, గణేష్, లక్ష్మారెడ్డి, విజయలక్ష్మి, పరమేశ్వర్‌రెడ్డి, చెంద్రమౌళి, విద్యాసాగర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బేజాడి సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



చిల్పూరు: రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని నష్కల్‌లో మంగళవారం సీతారామ ప్రగతి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఐకేపీ ఏపీఎం ఈద రమేష్‌కుమార్, సీసీ గట్టు శ్రీనివాస్, ఏఈఓ వినయ్‌కుమార్, సీఏలు శిలా భాగ్య, రంగు కవిత, లావణ్య, లక్ష్మి, రజిత, పుష్ప, కళ, కాశయ్య, ఎల్లయ్య, కోతి రాజు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ సేవలు మరువలేని



జనగామ: ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రశాంత్‌రెడ్డి తదితరులు



పాలకుర్తిలో.. నాయకులు

జనగామ: దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు ఎప్పటికి మరచి పోలేనివని కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వంగాల మల్లారెడ్డి, జిల్లెల్ల సిద్ధారెడ్డి, ఉడత రవి యాదవ్, మోటె శ్రీనివాస్, జమాల్ షరీఫ్, పిట్టల సతీష్, బండారు శ్రీనివాస్, తాటి కనుకస్వామి, జనార్దన్, గాజె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: ఇందిరాగాంధీ వర్ధంతిని మండల కేంద్రంలో నిర్వహించారు. ప్రధాన చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మహాత్మాచారి, నాయకులు బాలకిషన్‌గౌడ్, బుర్రా బాలమణి, వేణువందన, వెంకట్‌రెడ్డి, బుచ్చిరాజు, మోహిన్‌రెడ్డి పాల్గొన్నారు.

పాలకుర్తి టౌన్/పాలకుర్తి: మాజీ ప్రధాని, స్వర్గీయ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి అన్నారు. మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అనుముల మల్లారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్ గౌడ్,పాలకుర్తి సహకార బ్యాంకు మాజీ చైర్మన్ అడ్దూరి రవీందర్ రావు,బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఐలేష్ యాదవ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ ఖాయం



నినాదాలు చేస్తున్న నాయకులు

రఘునాథపల్లి: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని, స్టేషన్‌ఘన్‌పూర్‌లో కడియం శ్రీహరి లక్ష ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యమని జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోకల శివకుమార్ అన్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కోడూర్, గబ్బెట, కంచనపల్లిలోఆయన పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కడియం కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రజా సంక్షేమం కోసం అమలవుతున్న పథకాలను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు పనికిమాలిన విమర్శలు చేస్తున్నారన్నారు. జిల్లా రైతుబంధు సమన్వయ సమితి సభ్యుడు మారుజోడు రాంబాబు, నాయకులు నామాల బుచ్చయ్య, గవ్వాని నాగేశ్వర్, గైని శ్రీనివాస్, లోనె శ్రవణ్, గుండె జోషఫ్, ప్యారపు రాములు, దైద ప్రభాకర్, నానాజీ, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం



బచ్చన్నపేట: కొన్నె గ్రామంలో ఇటీవల చెక్క లక్ష్మయ్య మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పంపించిన ఆర్థిక సాయం బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు కొప్పురపు సిద్దారెడ్డి మంగళవారం అందించారు. సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్, నాయకులు రామాంజనేయులు, శివకుమార్, లక్ష్మణ్‌గౌడ్, శ్రీనివాస్, కిష్టయ్య పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో పలువురి చేరిక



బచ్చన్నపేట: కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

బచ్చన్నపేట: పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో వివిధ పార్టీల నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాయకులు జిల్లెల్ల దయాకర్‌రెడ్డి, నూకల బాల్‌రెడి, పిన్నింటి నారాయణరెడ్డి, గార్లపాటి మహిపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో పలు పార్టీల నాయకులను తీసుకెళ్లి పార్టీలో చేరారు. వారికి ప్రతాప్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**టీడీపీ బీఆర్‌ఎస్ నుంచి..**

మండలంలోని గుమ్మడవెల్లికి చెందిన టీడీపీ, బీఆర్‌ఎస్ పార్టీలో నుంచి కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర సమక్షంలో ఆ పార్టీలో చేరారు. సుమారు 40 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరి సింగపురం ఇందిర నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

**మల్కాపూర్ నుంచి..**


చిల్పూరు: మల్కాపూర్ గ్రామానికి చెందిన వడ్డెర కాలనీ సభ్యులు, బీజేపీ కార్యకర్తలు పార్టీ కోఆర్డినేటర్ కేశిరెడ్డి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇందిర సమక్షంలో పార్టీలో చేరారు. మైసయ్య, సమ్మయ్య, కొంరయ్య, యాదగిరి, రాజయ్య, వెంకటయ్య, యాదగిరి తదితరులు ఉన్నారు.

### స్వీట్ల పంపిణీ




జనగామ: టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు బెయిల్ వచ్చిన సందర్భంగా ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మయ్య ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ ఏరియాలో మంగళవారం స్వీట్లు పంపిణీ చేసి బాణసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్ గౌడ్, చీకట్ల నవీన్ గౌడ్, ఎండి ఇక్బాల్, గడ్డం కృష్ణ, బైరు బాబు, తాళ్లపల్లి ఎల్లేష్, ఎండి సిరాజ్, చోటేమియా, చెప్యాల ప్రసాద్, జెట్ట యాదగిరి, సుద్దాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవ చేసే భాగ్యం కల్పించండి



జఫర్‌గఢ్: మాట్లాడుతున్న కడియం శ్రీహరి



చిల్పూరు: ప్రచారంలో శ్రీధర్‌రావు

● బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి

జఫర్‌గఢ్: అభివృద్ధే తన ఎజెండా అని, తనకు ఐదేళ్లు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ప్రజలను కోరారు. బీఆర్‌ఎస్ ఆత్మీయ సమావేశాల్లో భాగంగా మండలంలోని కూనూర్, రఘునాథ్‌పల్లి, ఉప్పుగల్లు, తమ్మడపల్లి (ఐ), తిమ్మంపేట గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేపట్టారన్నారు. ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి, తీగల కర్ణాకర్‌రావు, బానోత్ రాజేష్‌నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కడియం శ్రీహరి గెలుపునకు కృషి**

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుకోసం సైనికుల్లా కృషి చేస్తామని బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జ్ లకావత్ చిరంజీవినాయక్ అన్నారు. కడియం శ్రీహరిని బీఆర్‌ఎస్వీ నాయకులు మంగళవారం హనుమకొండలోని ఆయన నివాసంలో చిరంజీవినాయక్ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్‌ఎస్ ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ పాల్గొన్నారు.

**మహిళా సంఘాల కృషి**

చిల్పూరు: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మండల మహిళా సంఘాలు తెలిపారు. హనుమకొండలోని కడియం నివాసంలో చిల్పూరు సర్పంచ్ రాజ్‌కుమార్, గద్దమీది వెంకటస్వామిల ఆధ్వర్యంలో నియోజకవర్గ మహిళా కోఆర్డినేటర్ నలిమెల రజిత, పోలు రమ, యాదమ్మ తదితరులు శ్రీహరిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

**భారీ మెజారిటీయే లక్ష్యం**

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలని చిల్పూరుగుట్ట ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు అన్నారు. మండలంలోని పల్లగుట్టలో రత్నాకర్ రెడ్డి అధ్యక్షతన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

**జయప్రదం చేయండి**

లింగాలఘణపురం: మండలంలో నేడు(బుధవారం) బీఆర్‌ఎస్ అభ్యర్థి శ్రీహరి పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీపీ జయశ్రీ, జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి కోరారు. బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని నెల్లుట్ల, పటేల్‌గూడెం, కుందారం, కిష్టగూడెం, చీటూరు, నేలపోగుల, వనపర్తి, వడిచర్ల, కొత్తపల్లి గ్రామాల్లో పర్యటించి సన్నాహక సమావేశాలను నిర్వహించారు.

## సంక్షిప్త సమాచారం

**బీఆర్‌ఎస్‌తోనే పల్లెల సమగ్రాభివృద్ధి**

దేవరుప్పుల: బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే పల్లెలు సమగ్రాభివృద్ధి చెందాయని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కొత్త జలంధర్‌రెడ్డి, పాము మోహన్ జె.సాయిలు, జనార్దన్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ధరావత్‌తండా, నల్లకుంటతండా, పొట్టిగుట్ట తండా, చిప్పరాళ్లబండ తండాల్లో బీఆర్‌ఎస్ బూత్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాటాడారు. పాలకుర్తిలో మంత్రి దయాకర్‌రావును అఖండ మెజార్టీతో గెలిపించేందుకు పాటుపడాలని సూచించారు.

**తప్పిపోయిన బాలుడిని పట్టుకున్న పోలీసులు**

జనగామ రూరల్: పట్టణంలోని సాన్‌మీరియా ప్రైవేట్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న కేతావత్ అఖిల్ తేజ్ మంగళవారం పాఠశాల గోడ దూకి పారిపోగా పోలీసులు స్పందించి పట్టుకున్న ఘటన మంగళవారం చోటు చేసుకుంది. రఘునాథపల్లి మండలంలోని సోమాయకుంట తండాకు చెందిన విద్యార్థి పట్టణంలోని సాన్‌మారీయా పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. కాగా, ఉదయం పాఠశాలలో ఉన్న విద్యార్థి మధ్యాహ్నం పారిపోయాడు. విషయం తెలుసుకున్న పాఠశాల యాజమాన్యం వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా స్పందించిన పోలీసులు 24 గంటల వ్యవధిలోనే సీసీ కెమెరాలను పరిశీలించి క్రైం పార్టీ సెయింట్ పాల్స్ స్కూల్ వెనకాల ఉన్నట్లు కనుగొని పట్టుకున్నట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు.

**ఘనంగా వల్లభాయ్ పటేల్ జయంతి**

పాలకుర్తి: మండలంలోని వావిలాలలోని జెడ్పీహెచ్‌ఎస్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంధురాలు హిమబిందు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా హిమబిందును సన్మానించారు.

**బీఆర్‌ఎస్‌లో చేరిక**

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు మంగళవారం బీఆర్‌ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి వారికి శాలువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు.

**బ్యాండ్ బహూకరణ**

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయాలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికాయల వరుణ్ రూ.10 వేల విలువ చేసే బ్యాండ్‌ను మంగళవారం బహూకరించారు. ప్రిన్సిపాల్ సిహెచ్ స్వప్న, ఎస్‌ఎంసీ చైర్మన్ దుర్గాసింగ్, ఎంపీటీసీ సభ్యులు జ్యోతి రజిత యాకయ్య ఉన్నారు.

**హక్కుల కోసం పోరాటమే ఏకైక మార్గం**

దేవరుప్పుల: అసంఘటిత కార్మికుల సమస్యలు, హక్కుల సాధన కోసం పోరాటమే ఏకైక మార్గమని సీపీఐ మండల కార్యదర్శి జీడీ ఎల్లయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కడవెండిలో దొడ్డి కొమురయ్య స్మారక భవనంలో ఏఐటీయూసీ 104వ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా ఎర్రజెండా ఎగురవేశారు. అనంతరం జరిగిన సమావేశానికి జీడీ నర్సింహ అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు. పైండ్ల సుధాకర్ , మేడబోయిన భిక్షపతి, వాన కొండయ్య, బెజగం ఎల్లయ్య పాల్గొన్నారు.

**నియామకం**



దేవరుప్పుల: బహుజన సమాజ్ వాది పార్టీ మండల కార్యనిర్వహక అధ్యక్షుడిగా కామారెడ్డిగూడేనికి చెందిన చింత ప్రసాద్‌ను నియమించినట్లు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ బహుజన మహనీయుల ఆశయాల పునాదుల మీద ఆవిర్భవించిన బీఎస్పీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని, తనపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర, జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.